Assemblies Of The Living Elohim (1. Tim 3:15) India presents............

Satyamunakai Poratam REGD. No. 67970 / 97

# సత్యమునకై పోరాటం

Regd. Monthly Newspaper
Postal Regd. No. H/APM/01/2009-2011
Valid upto 12/2011 Posted on 30th of Every Month
Annual Subscription Rs. 50/-

To :

Editor & Publisher :
Bro. Isaac E. Kusuma
Malikipuram - 533 253
E.G. Dist. (A.P.) India.

Website : www.aotle-india.org
E-mail : satyamunakaiporatam@gmail.com
Office : Ph : 98493 85038

VOLUME : 13 TAMMUZ-ELUL 5770 (JULY-AUGUST2009) PAGES:4 ISSUE 137

హెచ్చరిక:- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు

## వెఱ్ఱితనము – బలహీనత

- బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ

ప్రతీమనిషికి ఏదోకొంత వెఱ్ఱితనము–బలహీనత అనేవి ఉంటాయి. ఇవి మనిషికి ఎలా ప్రాప్తించాయి? అని పరిశీలిస్తే పరమతండ్రిని బట్టే అని చెప్పక తప్పదు. ఏమిటీ! అని ఆశ్చర్యపోతున్నారా! చూడండి వాక్యం ఏమి చెప్తుందో!!

ఎలోహీం **వెఱ్ఱితనము** మనుష్యజ్ఞానము కంటె జ్ఞానము గలది, ఎలోహీం **బలహీనత** మనుష్యుల బలముకంటే బలమైనది. 1కొరింథీ 1:25.,

అపోస్తలుడైన సౌలు పరమతండ్రియైన యావెచేత ఏర్పాటు చేయబడిన గొప్ప సాధనము. పరమతండ్రి తనను ఎంతో గొప్ప జ్ఞానముతో నింపి (2పేతురు 3:15) తన పరిచర్య జరిగించుకొనుచుండగా, తనను అనేకమంది వెఱ్ఱివానిగా మాటలాడిన సంఘటనలు ఉన్నవి. వాస్తవానికి అపోస్తలుడైన సౌలు వెఱ్ఱివాడు కాదు. కాని ఆయన "మెస్సీయ నిమిత్తము నేను వెఱ్ఱివాడను" అని అన్నాడు. 1కొరింథీ 4:10, 1:29.,

ఒక సన్నివేశంలో ఫేస్తు అనే రాజు, అపోస్తలుడైన సౌలును చూచి – సౌలా, నీవు వెఱ్ఱివాడవు, అతివిద్య వలన నీకు వెఱ్ఱిపట్టినదని గొప్ప శబ్దముతో చెప్పెను. అ॥కార్య 26:24., అయితే ఆ మాటకు సౌలు సమాధానం చెపుతూ – నేను వెఱ్ఱివాడను కాను గాని, సత్యమును స్వస్థబుద్ధియుగల మాటలనే చెప్పుచున్నాననెను. అ॥కార్య 26:25., పరమతండ్రియొక్క సత్యమును స్వస్థబుద్ధిగల మాటలు ఈలోకపు జ్ఞానియైన ఫేస్తునకు వెఱ్ఱితనముగా కనిపించినవి. వాస్తవానికి ఈలోక జ్ఞానము పరమతండ్రి దృష్టికి వెఱ్ఱితనము. 1కొరింథీ 1:20,24, కాని ఈలోక జ్ఞానులకు పరమతండ్రి జ్ఞానము వెఱ్ఱితనముగా కనిపిస్తుంది. ఆకీషురాజు యెదుట దావీదు చేసిన చర్య (1సమూ 21:10–15) పిచ్చితనముగా కనిపించినది. కాని అది ఎలోహీం యొక్క జ్ఞానముతో మహాజ్ఞానియైన ఆకీషు రాజు యెదుట దావీదు చేసిన పని. ఆకీషురాజుకు గాని, అతని అనుచరులకు గాని అర్థం కాలేదు.

యషువ మెస్సీయను మతిచలించిన వ్యక్తిగా (మార్కు 3:21) ముద్రవేసి పట్టుకోవాలనుకున్నారు. కాని ఆయనను గూర్చి అనేకులు ఇచ్చిన సాక్ష్యములు ఎంతో అద్భుతములు – ఆ మనుష్యుడు మాటలాడినట్లు ఎవడును ఎన్నడును మాట్లాడలేదు. (యోహాను 7:46) ఈ జ్ఞానం, ఈ పాండిత్యం ఇతనికి ఎక్కడనుండి వచ్చాయి? అని ఆశ్చర్యపడినవారు కూడా కలరు. కనుక యావెజ్ఞానముతో నింపబడినవారు ఈలోకమునకు వెఱ్ఱివారిగానే కనబడ్డారు. పరమతండ్రిచే వాడబడిన ప్రతీ భక్తుడు వెఱ్ఱివానిగానే ఈలోకమునకు కనబడుచున్నాడు. పరలోకజ్ఞానము ఈ లోకస్తులకు వెఱ్ఱితనముగా ఉంది. (1కొరింథీ 1:20–24) నశించువారికి వెఱ్ఱితనము, రక్షించబడువారికి అది ఎలోహీం శకియై యున్నది. ప్రకృతి సంబంధులైన మనుష్యులకు అది అర్థంకానిదిగా ఉంది. 1కొరింథీ 2:14.

మీరెపుడైనా యావెసేవకులనెవరినైనా అతడొక పిచ్చివాడని గాని, మెంటల్‌కేస్ అని గాని అన్నారా? అయితే ఒకసారి ఆ వ్యక్తిని గూర్చి మీరు ఆలోచించవలసినదే; పరమతండ్రిచే వాడబడే వ్యక్తి మాత్రమే ఈ లోకమునకు పిచ్చివాడిగా కనిపిస్తాడు. కాని వాస్తవానికి అతడు పిచ్చివాడు కాడు గాని ఈలోక జ్ఞానముతో నింపబడిన నీవు పిచ్చివాడవు. ఈ లోక జ్ఞానము యావె దృష్టికి వెఱ్ఱితనము 1కొరింథీ 1:20, సత్యమునకు, స్వస్థబుద్ధిగల మాటలకు ఈలోకజ్ఞానులు చెప్పే మాటలు పిచ్చివి. కాని అవి సత్యము స్వస్థబుద్ధిగల మాటలు. కొంతమందికి "మాటలతో కొట్టడం"(యిర్మియా 18:18) అలవాటు. నాలుకలను బాణములుగా సంధించి, కొట్టిపారేస్తూ ఉంటారు. యిర్మియా 18:18 చదవండి. ఎదుటివాని మాటలు వినకుండా ఉండడం కోసం – "వాడు దయ్యము పట్టినవాడు, వాని మాట ఎందుకు వింటున్నారు?" అని అంటారు. అంతే; అందులో నిజమేంటి తెలుసుకోకుండానే అతడిని అలా వదిలేస్తారు. యషువ మెస్సీయ జీవితంలో కూడా ఇలాగే జరిగింది: యోహాను 9వ అధ్యాయం చదవండి. అటులనే యోహాను 10:20 కూడా చదవండి. వాడు దయ్యము పట్టినవాడు, వెఱ్ఱివాడు; వాని మాట ఎందుకు వినుచున్నారనిరి: అంటే అలా చెప్పి ఆయన మాటలను, విననివ్వకుండా చేసారు ఆనాటి ఈలోక జ్ఞానులు. నేడు కూడా అంతేనండి. ఈలోక జ్ఞానముతో నింపబడిన వ్యక్తులు పరలోక జ్ఞానమును పిచ్చితనముగా నిరూపిస్తూ ఉంటారు. కాని వాస్తవానికి వారే పిచ్చివారు.

ఇక బలహీనత విషయానికొస్తే, మనం ఓర్చుకునే కొద్దీ దానిని బలహీనతగా అనుకుంటారు. అదే రీతిగా పరమతండ్రి మనలను క్షమించేకొద్దీ, క్షమిస్తూ ఉండడమే ఆయనకున్న బలహీనత అని అనేకమంది ప్రసంగించుట నేను విన్నాను. బలవంతులు బలహీనులపై చేసే కార్యములు చాలా ఘోరంగా ఉంటాయి. బలహీనులు వారి బలహీనతను బట్టి ఓర్చుకుంటుంటే, దానిని వారు చులకనగాను, చేతగానితనంగాను భావిస్తారు. ర్యాగింగు, టీజింగ్ మొ॥గునవి అన్నీ ఈ కోవకే చెందినవి. ఉన్నతాధికారులు క్రిందనున్నవారిని హింసిస్తూ ఆనందిస్తారు. ఓర్పు, సహనం అనేకమందికి చేతకానితనంగా కన్పిస్తూ ఉంటుంది.

రాజైన దావీదు విషయంలో (2సమూ 17:1–14) అబ్షాలోము, అతని అనుచరులు చేసిన కుట్ర అదే: దావీదు బలహీనముగా ఉన్న సమయము చూసి అతడిని చంపి, రాజ్యం తీసుకుందాం అని ప్రయత్నించారు. కాని బలహీనుల విమోచకుడు చాలా బలవంతుడు అనే సంగతి వాళ్ళకు అర్థం కాలేదు. బలహీనులతో వేళాకోళం ఆడకండి. బలహీనులను మీ డైలాగ్స్‌తో (సూటుపోటు మాటలు) బాధించకండి. పరమతండ్రి మిమ్మును సహించడు.

**పురాతనమైన పొలిమేర రాతిని తీసివేయకుము, తలిదండ్రులు లేనివారి పొలములోనికి నీవు చొరబడకూడదు వారి విమోచకుడు బలవంతుడు ఆయన వారి పక్షమున నీతో వ్యాజ్యెమాడును. సామెతలు 23:10,11.**

పొలిమేర రాయి మనిషియొక్క హద్దులను సూచిస్తుంటుంది. ప్రతీ మనిషికి కొన్ని హద్దులు ఉంటాయి. ప్రతీ ఒక్కరు వారి వారి హద్దులలో ఉండాలి. అపోస్తలుడైన సౌలు కూడా పరిచర్యలోని హద్దులను/పొలిమేరను గూర్చి 2కొరింథీ 10:11,12లో మాట్లాడుచున్నాడు. హద్దు మీరి ప్రవర్తించు వారెవరైనా శిక్షార్హులే. "Tresspassers will be prosecuted" అనే బోర్డు మనం చాలా చోట్ల చూస్తుంటాము. అది బైబిలు లోని మాటే. బలహీనుల విషయములో బలవంతులు హద్దులు మీరుతూ ఉంటారు. బలహీనులు ఏమీ చేయలేని స్థితిలో వారి విమోచకునికి మొర్రపెట్టుకుంటారు. అయితే బలహీనుల విమోచకుడు బలవంతుడు అనే సంగతి వాళ్ళమీదికి వెళ్ళేవాళ్ళకి తెలియదు. కాని ఆయన వారితో వ్యాజ్యమాడునపుడు వాళ్ళు దానిని గుర్తిస్తారు. బలహీనులపై అధికారంచేయడం తప్పు అని బైబిలు బోధిస్తుంది. న్యాయాధిపతులను కూడా ఆయన బేధాభిప్రాయం చూపకుండా బలహీనులకు సక్రమమైన న్యాయం అందించుమని వ్రాయబడింది. బలహీనుల జోలికి వెళ్ళి ఎలా శిక్షించబడ్డారో వాక్యం ద్వారా చూద్దాం.

1. దావీదు అలసటనొంది బలహీనముగా ఉన్నాడని గ్రహించిన దుష్టుడైన అబ్షాలోము దావీదు మీదికి లేచి నాశనం అయ్యాడు. 2సమూ 17:1–18.
2. సమూయేలు దహనబలి అర్పించుచున్న సమయంలో ఫిలిష్తీయులు ఇశ్రాయేలు మీదికి యుద్ధానికి వచ్చి వారి విమోచకుడైన యావె ద్వారా హతము చేయబడ్డారు. 1సమూ 7:10,11
3. ప్రయాసపడి అలసియున్న సమయములో ఇశ్రాయేలీయులను వెనుక దెబ్బ తీసిన అమాలేకీయులను వారి విమోచకుడు జ్ఞాపకం చేసికొని వాళ్ల పేరునే తుడిచివేసాడు. ద్వితీ 25:17–19, 1సమూ 15:2,3, నిర్గమ 17:8–16.
4. పార్టీ మార్చేసి దుష్టులతో చేయి కలిపిన భక్తుడైన అహీతోపేలు దావీదు యొక్క ప్రార్థనతో ఎలా ఉరిపెట్టుకుని చనిపోయాడో మీరే చదవండి. 2 సమూ 15:30,31, 16:23, 17:14,23. (కష్టసమయాల్లో భక్తులు, అండగా ఉండవలసినవారు కూడా సాతానుతో కలిసిపోతారు. అయినా మన విశ్వాసం మనం వదులుకోకూడదు. ఇలాంటి సమయాల్లో ఏమనిషినీ నమ్మకూడదు. పూర్తిగా ఆయన మీద ఆధారపడి జీవించాలి.)
5. యెజెబేలు మహారాణి బలహీనుడైన నాబోతుపై అన్యాయం చేసి తన ద్రాక్షతోటను వశపరచుకుంది. చాలా క్రూరంగా అతన్ని హింసించి చంపించింది. కాని రాణి ఎలా చచ్చిందో/చంపబడిందో మీకు తెలుసుగదా! నాబోతు యొక్క విమోచకుడు బలవంతుడు గనుకనే యెజెబేలు చాలా నీచాతినీచంగా చంపబడింది. 2రాజులు 9:33–37.
6. దీనా విషయంలో షెకెము రాజు చేసినది చూస్తున్నాం. ఆదికాండం 34:2,31,25,26 ఆ రాజు+ ఆ దేశ నివాసులు కత్తివాత చేత హతం చేయబడ్డారు.
7. తమ్ముడైన హేబేలును చంపి అన్న కయీను శపించబడి దేశదిమ్మరి అయ్యాడు. ఆది 4:12.

కొంచెం బలం ఉంటే చాలు బలహీనులను చాలా నీచాతినీచంగా చూస్తారు. కొంచెం అందంగా ఉంటే చాలు ఇక పట్టుకోలేము. మెలికలు తిరిగిపోతారు. కొంచెం డబ్బు ఉంటే చాలు మిగతా వాళ్ళెవరూ కనపడరు. స్వార్థం, మోసం అసూయ బుద్దులుంటే రక్తసంబంధాలను కూడా వదిలేస్తుంటారు. స్థితిగతులను బట్టి ఎదుటివారిని హీనంగా చూస్తుంటారు. కాని బలహీనుల విమోచకుడు బలవంతుడు. గర్వం నాశనానికే నడుపుతుంది. నీవు ఏ కొలతతో కొలుస్తావో అదే విధంగా నీకు కొలవబడుతుంది. నీవు ఏమి విత్తుకుంటావో అదే నీవు కోసుకుంటావు. నీవు చేసినదే నీ నెత్తి మీదికి నీవు తెచ్చుకుంటావు.

శరీరాన్ని బట్టి, డబ్బునుబట్టి, పదవినిబట్టి, పొంగిపోకండి. ఒక నిమిషంలో మీ బ్రతుకు తారుమారు అవ్వగలదు (ధనవంతుడు–లాజరువలె). నేను సర్వదా దొరసానిగానే ఉంటాను. నాకు ఏ శోకమూ ఉండదు అని భ్రమపడింది ఒకామె. క్షణంలో ఎగిరిపోయింది. యెషయా 47:7,8,9; యావె ఉగ్రత దినమున మీ వెండి, బంగారములు మిమ్మును రక్షించజాలవు. (జెఫన్యా 1:18) భర్తకు పుట్టు రోషము మహా రౌద్రముగలది. ప్రతీకారము చేయుకాలమందు అట్టివాడు కనికరపడడు. ప్రాయశ్చిత్తమేమైనను నీవు చేసినను వాడు లక్ష్యపెట్టడు. ఎంత గొప్ప బహుమానములు నీవిచ్చినను వాడు ఒప్పుకొనడు. సామెతలు 6:34,35; బిడ్డల తల్లిని గొడ్రాలుగా చేయగలడు. గొడ్రాలును బిడ్డల తల్లిగా చేయగలడు. (1సమూ 2:5) నోరుంది గదా అని పనికిరాని వాగుడు వాగితే నోటికి తాళం వేసేస్తాడు. శాశ్వతంగా మూసేస్తాడు. నాలుక ఉంది గదా అని నీ ఇష్టం వచ్చినట్లు ఆడిస్తే కోసేస్తాడు. జాగ్రత్త...! కళ్ళు ఉన్నాయి కదా అని పనికిమాలిన చూపులు చూస్తే పెరికివేస్తాడు. శరీరం ఉంది కదా అని ఉద్రేకపడకూడదు. సరిగ్గా నాలుగు విరోచనాలు పట్టుకుంటే తెల్లవారేసరికి నీవు క్లోజ్ అయ్యిపోతావు. నీ శరీర డంబం ఎగిరిపోయినట్లే. ఏదో కీడు చేయాలని నీవు తలంచక ముందే యుద్ధారంభంలోనే నీవు కూలిపోగలవు. యావెకు భయపడి జీవించండి.

ప్రేమగా మంచిగా ఉండే సేవకులంటే విశ్వాసులకి చాలా చులకనగా ఉంటుంది. అదే దగ్గరకు రానివ్వకుండా దూరంగా ఉంటే సేవకులను గౌరవిస్తారు, వారి గూర్చి ఎంతో గొప్ప చెపుతూ ఉంటారు. వాస్తవానికి వీరిని వారు అసలు వారిదరికే రానివ్వరు. పెదవులపై ప్రేమ ఒలకబోస్తూ మాట్లాడే మాటలకు ఇచ్చిన ప్రాముఖ్యత, క్రియాపూర్వకమైన మాటలకు ఉండదు.

విశ్వాసులను అదరగొట్టి, బెదరగొట్టి పబ్బం గడుపుకునే సేవకులను చాలామందిని చూసాను. సేవకులను ఎదిరిస్తే శాపం వచ్చేస్తుంది అనేసరికి విశ్వాసులు భయపడిపోయి వారు చెప్పినట్లు చేస్తారు. అదే మంచిగా ప్రేమగా దరికి తీసుకొని చూసే సేవకులంటే చాలా చులకన చేస్తారు విశ్వాసులు.

కొంతమంది విశ్వాసులుంటారు వారు ప్రేమించే వారినే ప్రేమించలేరు. ద్వేషించేవారిని ఎలా ప్రేమించగలరు? మోసానికి, వేషధారణకు పడినంత తొందరగా స్వచ్ఛమైన భక్తికి పడరు. మోసగాళ్ళను ప్రేమించినంత చక్కగా నీతిగలవారిని ప్రేమించలేరు.

జీవముగల ఎలోహీం చేతిలో పడుట బహు భయంకరం అని గుర్తెరిగి జీవించాలి. బలహీనుల జోలికి వెళ్ళకండి. వారి విమోచకుడు బలవంతుడు. మిమ్మును చీల్చి చెండాడుతాడు. గుర్తించుకోండి **బలహీనుల విమోచకుడు చాలా బలవంతుడు**.

### ఎడిటర్ నోట్

| | |
|---|---|
| ప్రియ పాఠకులకు షలోం. పత్రికను ఉచితముగా పొందుచున్నవారు తప్పక సం॥ర చందా రూ. 50/– పంపి పత్రికను పొందవలెను. ఈ పరిచర్య ద్వారా బాప్తీస్మము పొంది సత్యములో నడచుచున్న సహోదరులు తప్పక పత్రిక పరిచర్యకై సహకరించవలెను. దూరముగా ఉన్న సహోదరులు తమ కానుకలను ఆన్‌లైన్ ద్వారా పంపించవచ్చును. | **Isaac E. Kusuma<br>Online A/C No.10664134898<br>Bank Code 0885<br>SBI, Narsapur, W.G.Dt**<br><br>**Isaac E. Kusuma<br>Online A/C No. ABG 0361-10025001028<br>Bank Code 0361<br>Andhra Bank<br>Malikipuram, E.G.Dt.** |

**ప్రియ పాఠకులారా, సత్యమునకై పోరాటం అను పత్రికకు మీరు చందాదారులైననూ మీకు పత్రిక రావడం లేదా?**

ఒకవేళ ఇలా జరుగుతుంటే మీ యొక్క పూర్తి అడ్రస్ ఒక కార్డుపై వ్రాసి **ఎడిటర్, సత్యమునకై పోరాటం, మలికిపురం–533253, తూ॥గో జిల్లా** అడ్రస్‌కు పంపించవలసినదిగా కోరుచున్నాము. లేనిచో మీయొక్క అడ్రస్ 98493 85038 అను నంబర్‌కు SMS లేదా ఫోన్ చేయవలసినదిగా కోరుచున్నాము. వీలైనంత త్వరగా మీకు పత్రిక చేరులాగున మేము సహాయపడగలము.

# వధువు

| | |
|---|---|
| 1. మహిమ గల రాజకుమార్తె అంత:పురములో నుండునది. | పగీ 1:4, కీర్తనలు 45:13,14 |
| 2. నల్లనిదైనను సౌందర్యవంతురాలు. | పగీ 1:5 |
| 3. గువ్వకన్నులు కలది. ప్రకాశమానమైన కన్నులు కలది. | పగీ 1:15, 4:1, సామె15:30, 1సమూ14:27-29 |
| 4. ప్రేమాతిశయము చేత మూర్చిల్లునది. | పగీ 2:5, 5:6, 7:8 |
| 5. ప్రియునితో విందుశాలకు వెళ్ళునది. | పగీ 2:4 |
| 6. స్వరము మధురము. | పగీ 2:14 |
| 7. ప్రియుని కొరకై గాలించి, వెతికి పట్టుకొనే పట్టుదల కలిగినది. | పగీ 3:2-4 |
| 8. పరిపూర్ణమైన ప్రేమానుభవమును పొందునది. | పగీ 3:5, 2:7, 8:4 |
| 9. కళంకము లేనిది. | పగీ 4:7, 6:9 |
| 10. హృదయంతో, చూపుతో, హారములలో ఒకదానితో వశపర్చుకొనునది. | పగీ 4:9 |
| 11. ప్రేమ మధురము ఎంతో సంతోషము. | పగీ 4:10 |
| 12. తేనియలొలుకు పెదవులు. | పగీ 4:3 |
| 13. నోరు సుందరము. | పగీ 4:3 |
| 14. జలకూపము, ప్రవాహజలకూపము. | పగీ 4:12-15 |
| 15. ప్రియుని యెడల జాలి పడునది. | పగీ 5:4 |
| 16. తన ప్రియుని వర్ణించునది. | పగీ 5:10-16 |
| 17. కనుదృష్టితో వశపర్చుకొనునది. | పగీ 6:5 |
| 18. పాదరక్షలతో అందముగ నడచునది. | పగీ 7:1 |
| 19. ఆనందకరమైన వాటిలో అతిసుందరమైనది అతిమనోహరమైనది. | పగీ 7:1 |
| 20. ప్రియుని ఆశలు తీర్చునది. | పగీ 7:10 |
| 21. ప్రేమ సూచనలు తెలుపునది. | పగీ 7:12 |
| 22. ఈమె శయస్థానం పచ్చని చోటు. | పగీ 1:16, కీర్తనలు 23:2, 1కొరింథీ 6:17 |
| 23. ప్రియుని కొరకు దాచి ఉంచునది. | పగీ 7:13 |
| 24. పవిత్రమైన ముద్దులు పెట్టునది. | పగీ 8:1 |
| 25. మంచి మంచి ఫలరసములు యిచ్చునది. | పగీ 8:2 |
| 26. ప్రియుని మీద ఆనుకొని బ్రతుకునది. | పగీ 8:5 |
| 27. ఈమె ప్రేమ మరణమంత బలవంతమైనది. | పగీ 8:6 |
| 28. ప్రియునికి పరిచర్య చేయునది. | పగీ 3:4, 5:2-6. |
| 29. ప్రియుని కొరకు అవమానములు భరించి, దెబ్బలు తిని, గాయపర్చబడునది. | పగీ 5:7 |
| 30. పదివేలమంది పురుషులతో తన ప్రియుని స్వరమును, ప్రియుని గుర్తించు వివేచన కలిగినది. | పగీ 5:10 |
| 31. ప్రియునిద్వారా పొగడబడునది. అందాలరాశీ! సుగుణాల సుందరీ, ప్రాణేశ్వరీ! ప్రియురాలా! పావురమా! నిష్కళంకురాలా! నల్లనిదానా! నారీమణీ! ద్రాక్షతోట కావలిగుత్తీ! పద్మమా! రాజకుమార పుత్రికా! మొ॥గు మాటలతో ప్రియునిద్వారా పొగడబడునది. | పగీ 6:8 |

**నిజమైన యషువ మెస్సీయ సమాజము వధువును పోలి ఉండును.**

# వేశ్య

| | |
|---|---|
| 1. ఒకప్పుడు ఇంటి యెదుట, ఒకప్పుడు సంతవీధులలో, ప్రతీ సందు దగ్గర, చిమ్మచీకటిలో నుండునది. | సామె 7:8-12 |
| 2. సౌందర్యవంతురాలే కాని వేశ్య. | యెహెజ్కేలు 16:15,25 |
| 3. కాటుక కన్నుల కిలాడి ఈ లేడీ కొంపలు కూల్చే గుంట లోతైన గుంట. | యెహెజ్కేలు 23:40 |
| 4. కామాతురతతో మోహించునది. | యెహెజ్కేలు 23:6,7,20 |
| 5. విటకాండ్రతో వధశాలకు పోవునది. | సామె 7:27 |
| 6. బొబ్బలు పెట్టునది. జగడగొండి/గయ్యాళి మొ॥నది. | సామె 7:11 |
| 7. నేను నీ కోసమే వస్తున్నాను గాని నీవే నాకు కనబడ్డావు అనే నంగనాచిది. | సామె 7:15 |
| 8. వలపు తీర్చుకొను కాముకురాలు. | సామె 7:18,యెహెజ్కేలు 23:17. |
| 9. అంతా పుచ్చే | |
| 10. లాలన మాటలతో లొంగదీసుకునేది. | సామెతలు 7:21 |
| 11. మరణముకన్నా దు:ఖము కలిగించేది. | ప్రసంగి 7:26 |
| 12. తేనె కారుస్తాది కాని అది విషం. | సామెతలు 5:3 |
| 13. లాలన, ఇచ్చకపు నోరు. | సామెతలు 7:21 |
| 14. నాశనకూపము, అగ్నిహోత్రము, | |
| 15. చంపడమే దీని పని, | సామె 7:26,యెహె 23:45 |
| 16. సొంత పేరు కోసం ప్రాకులాడునది. తననే వర్ణించాలనుకుంటుంది. | |
| 17. ఇచ్చకపు మాటలతో ఈడ్చుకుపోవునది. | సామె 7:21 |
| 18. స్వేచ్ఛగా తిరుగునది. దాని పాదములు దాని ఇంట నిలువవు. | సామెతలు 7:11 |
| 19. అగ్నిగుండంలో ఆరని అగ్నిలాంటిది, చావని పురుగులాంటిది. | |
| 20. ఆశాభగ్నురాలు, నెత్తిమీద చెంగు వేసే రకం. | యెహెజ్కేలు 23:18 |
| 21. వలపు తీర్చుకునే ఆలోచనలు చెబుతుంది. | సామెతలు 7:18-20 |
| 22. రత్నకంబళ్లను, నారదుప్పట్లను పరిచిన మంచం. | సామెతలు 7:16,17 |
| 23. విటకాండ్రను దోచుకోవడమే దీని పని. | యెహెజ్కేలు 23:42, సామెతలు 9:17 |
| 24. సిగ్గుమాలిన ముఖముతో ముద్దులు పెట్టునది. | సామెతలు 7:13 |
| 25. మసిణి పండు రసం పట్టించునది. | సామెతలు 5:4 |
| 26. విటకాండ్ర మీదే వ్యాపారం. | యెహెజ్కేలు 23:6-12 |
| 27. మరణం కన్నా ఎక్కువ దు:ఖము కలిగించేది. | ప్రసంగి 7:26 |
| 28. గాయపర్చి త్రోసి వేయునది. | సామెతలు 7:26 |
| 29. గాయపరచి పడద్రోయడమే దీని పని. | సామెతలు 7:26 |
| 30. విటకాండ్రే పదివేలు దీనికి ఏ స్వరము అయినా ఫర్వాలేదు. | |
| 31. విటకాండ్ర ద్వారానే నాశనం అవ్వబడునది. | యెహెజ్కేలు 23:22-35, యెహెజ్కేలు 16:35-43 |

**సాతాను సమాజములన్నీ వేశ్యను పోలి ఉండును**

- బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ

# మరి యెక్కువ కీడు నీకు కలుగకుండునట్లు ఇకను పాపము చేయకు

**- బ్రదర్. ఐజక్ ఇ. కుసుమ**

**ఇదిగో స్వస్థత నొందితివి; మరి యెక్కువ కీడు నీకు కలుగకుండునట్లు ఇకను పాపము చేయకుమని చెప్పగా యోహాను 5:14.**

నేనును నీకు శిక్ష విధింపను; నీవు వెళ్ళి ఇక పాపము చేయకుమని ఆమెతో చెప్పెను. యోహాను 8:11.

1. ఆజ్ఞాతిక్రమమే పాపము........................................... 1యోహాను 3:4
2. కాబట్టి మేలైనది చేయనెరిగియు ఆలాగు చేయనివానికి పాపము కలుగును యాకోబు 4:17
3. ప్రార్థించకపోవడం పాపం........................................... 1సమూ 12:23
4. తిరుగుబాటు చేయడం పాపము................................... 1సమూ 15:23
5. సకల దుర్నీతి పాపమే............................................. 1యోహాను 15:22
6. తెలుసుకొని నడవక పోవడమే పాపము.......................... యోహాను 15:22
7. మరణపు ముల్లు పాపము........................................... 1 కొరింథీ 15:56

పాపాలను గూర్చి తెలుసుకోవాలంటే బైబిలు బాగా చదవండి. పాపాల లిస్ట్ తయారు చేసుకోండి. తద్వారా పాపాలు అంటే ఏమిటో గ్రహించండి.

ఒకానొక సమయంలో మనమంతా పాపులమే కాని మెస్సీయ ఆత్మ ద్వారా ఒప్పించండి, మారుమనస్సు పొంది, పాపక్షమాపణ కొరకై యషువ మెస్సీయ నామంలో బాప్తీస్మం పొందిన తరువాత నుండి మనము పాపులము కాము. ఆయన కృపను బట్టి ఆయన రక్తం ద్వారా మనము నీతిమంతులముగా తీర్చబడినాము. గనుక మనము పాపులము కాము. పాపుల ప్రార్థన ఆయన వినడు. యోహాను 9:31 ఆయన కన్నులు నీతిమంతుల మీదను, ఆయన చెవులు వారి ప్రార్థనవైపునను ఉన్నవి. 1పేతురు 3:12, పాపులను ఆయన నీతిమంతులుగా తీర్చిదిద్దిన తరువాత తిరిగి మరళా పాపం చేస్తే **"మరి యెక్కువ కీడు"** కలుగుతుందని ఆయన చెప్పాడు.

ఈ రోజుల్లో చాలామంది మేము రక్షణ పొందకముందే బాగున్నాము, అంతకు ముందు బ్రతుకే చాలా బాగుంది. ఇప్పుడు శ్రమలు, శోధనలు, బాధలు వచ్చేస్తున్నాయి అని అంటుంటారు. ఆనాడు ఐగుప్తు నుండి బయలుదేరిన ఇశ్రాయేలీయులు కూడా ఐగుప్తే బాగుంది యిక్కడ చచ్చిపోతున్నాం అని అన్నారు. అయితే శ్రమలు రెండు రకాలు.

1. ఆయన కొరకు నిలబడి శ్రమ పడటం.
2. ఆయన నుండి తొలగిపోయి మరళా పాపంలో పడి "మరి యెక్కువ కీడు" కల్గించుకోవడం.

ఇందులో మీ శ్రమలు దేనినిబట్టి? బాప్తీస్మం పొందేటప్పుడు ప్రమాణాలు చేస్తారు.

1. ఆయన ఒక్కడేనని నమ్మి ఆయనను సేవిస్తామని
2. ఆయన రక్తంలో పాపక్షమాపణ కలిగి నీతిమంతులుగా తీర్చబడ్డామని.
3. ఆయన ఆజ్ఞలు గైకొంటామని/ధర్మశాస్త్రం పాటిస్తామని
4. విశ్రాంతి దినమున/నియామక కాలములయందు సమాజంగా కూడతామని.
5. దశమ భాగం ఇస్తామని/ధాన ధర్మాలు చేస్తామని
6. సమాజంలో సాక్షిగా నిలబడతామని
7. మరణం వరకూ నమ్మకంగా ఆయనను వెంబడిస్తామని.

మరి ఇవన్నీ చేస్తున్నారా? మీకు మీరే పరిశీలన చేసుకోండి. బాప్తీస్మం పొందిన తరువాత మీలో వచ్చిన మార్పు ఏది? మీ నడవడిలో తేడా ఏది? మీ పాత జీవితానికి - క్రొత్త జీవితానికి గల వ్యత్యాసం ఏది? మిమ్ములను మీరే పరిశీలించుకోండి. మీ బ్రతుకు మీకే అర్థం అయ్యిపోతాది.

చాలా మందిలో ఒక తప్పుడు అభిప్రాయం ఉంది. ఆయనను నమ్ముకున్న వెంటనే ధనవంతులైపోతామని, జీవితంలో ఏదో కలిసివచ్చేస్తాదని, స్టార్ మారిపోతాదని; కాని ఒక ముఖ్య విషయం గుర్తుంచుకోవలసింది ఏమిటంటే; మెస్సీయను నమ్మింది రక్షణ కొరకు, మరియు ఈ భూమి మీదికి రాబోయే ఉగ్రత నుండి మన ఆత్మలను రక్షించుకోవడం కొరకు మనం ఆయనను నమ్మవలసి ఉంది. స్టార్ మారడం కాదు, మన బ్రతుకు మారాలి.

| | |
|---|---|
| మెస్సీయకు | బెలియాలుకు |
| సత్యమునకు | అసత్యమునకు |
| పరిశుద్ధాత్మకు | లౌకికాత్మకు |
| విశ్వాసికి | అవిశ్వాసికీ |
| వెలుగుకి | చీకటికీ |
| వాక్యానికి | ఆచారానికీ |
| పరిశుద్ధుల సహవాసానికి | దయ్యపు సహవాసానికీ తేడా తెలియాలి. |

అట్టి మార్పు/తేడా/వ్యత్యాసం లేకపోతే ఉపయోగం లేదు.

1. సౌలు జీవితంలో మార్పును చూడండి.
2. సమరయ స్త్రీ జీవితంలో మార్పును గమనించండి.
3. జక్కయ్య జీవితంలో మార్పును చూడండి.
4. దయ్యం పట్టినవాడు బాగుపడిన తర్వాత స్థితి గమనించండి.
5. తప్పిపోయిన కుమారుని మారుమనస్సు చూడండి.
6. గారడీ సీమోను పశ్చాత్తాపం గూర్చి చదవండి.
7. మ్రాను మీది దొంగ ఎలా మారాడో గ్రహించండి.

వాళ్ళ బ్రతుకులు పరిశీలించి వారు మెస్సీయవైపు తిరిగి ఎలా మార్పు చేసుకున్నారో గ్రహించండి. మార్పు/తేడా/వ్యత్యాసం కనిపించకపోతే అది వ్యర్థం.

1. నాగటి మీద చెయ్యివేసి వెనుకకు తిరిగి చూచేవాడు ఆయన రాజ్యానికి అర్హుడు కాడు. లూకా 9:62
2. యరూషలేం నుండి యెరికోకు ప్రయాణం చేసేవాడు పనికిరాడు. లూకా 10:30
3. కానాను కని బయలుదేరి కష్టం వచ్చేసరికి వెనక్కి (ఐగుప్తునకు) వెళ్ళాలని చూచేవాడు పనికిరాడు.
4. రూతు వలె అత్తను వెంబడించకపోతే వేస్ట్
5. సమరయ స్త్రీ వలె ఊరిని ఊరిని మెస్సీయకడకు నడిపించకపోతే వేస్ట్
6. బర్నబావలె పిరికి వాళ్ళతో సహవాసం చేస్తే అదీ వ్యర్థమే.
7. పుట్టు గుడ్డివాని తల్లి దండ్రుల్లా సమాజానికి జడిస్తే అదీ వృధాయే.
8. నికోదేములా మనుషులకు జడిసి నైట్ కనిపిస్తే అదీ వ్యర్థమే.
9. దేమాలా రక్షించండి కొంతకాలం సేవచేసి లోకంలో కలిసిపోయినా ఉపయోగం లేదు గదా!
10. జనాలకు జడుస్తూ లోలోపల సీక్రెట్‌గా ప్రేమిస్తే మెస్సీయ నిన్ను పెళ్ళిచేసుకుంటాడా? ఆలోచించు.
11. తెలియక చేసినా/తెలిసి చేసినా దెబ్బలు తప్పవట (లూకా 12:47-49) ఇంతకీ ఏం చేద్దామని?
12. రక్షించబడి నశించడానికి (యూదా 1:5)? లేక అంతము వరకూ సహించి రక్షించబడడానికా? ఆలోచించండి.
13. వెనుకంజ వేస్తే మరో ఏడు దయ్యాలు వస్తాయి. ముందుకు సాగితే శ్రమలు వస్తాయి. ఏది కావాలి?

అనేక శ్రమలను అనుభవించి మనము ఎలోహీం రాజ్యములో ప్రవేశింపవలెననియు వారిని హెచ్చరించిరి.
అట్టివారికి ఈ లోకము యోగ్యమైనది కాదు
అయితే మీరు లోకసంబంధులు కారు; నేను మిమ్మును లోకములో నుండి ఏర్పరచుకొంటిని
మీరు మూర్ఖులగు ఈ తరమువారికి వేరై రక్షణ పొందుడని వారిని హెచ్చరించెను. అ॥కార్య 2:40

# యావెజనుడంటే ?

**- బ్రదర్. ఐజక్ ఇ. కుసుమ**

- సత్యవంతుడై ఉండి, ఎలోహీం మార్గమును సత్యముగా బోధించుచూ ఎవరినీ లక్ష్యపెట్టక, ముఖస్తుతి, మోమాటం లేనివాడై ఉంటాడు. మత్తయి 22:16, యోబు 32:20–22, యాకోబు 2:1.
- ఎలోహీం కన్నా రక్త సంబంధులను, బంధుమిత్రులను, తల్లిదండ్రులను, పిల్లలను, ఆఖరికి తన భార్యను ఎక్కువగా ప్రేమించనివాడై ఉంటాడు. ప్రాణాన్ని కూడా లెక్క చెయ్యనివాడై ఉంటాడు. ద్వితీ 33:8,9, నిర్గమ 32:27,28, యిర్మియా 9:4, మీకా 7:5, అ॥కార్య 21:13.
- బహుమతులకు, లంచాలకు లొంగనివాడై ఉంటాడు. 1రాజులు 13:7, 2రాజులు 5:15, సంఖ్యా 22:18, 1సమూ 12:3, అ॥కార్య 8:19.
- నేను–నా అనే అహంభావాన్ని చంపుకొని ఎలోహీంనకే గౌరవము, మర్యాద, ఘనత, కీర్తి తెచ్చేవాడై యుంటాడు. న్యాయాధి 8:23, మత్తయి 26:39, యోహాను 1:27,28.
- డాక్టర్లు, ఆసుపత్రులు, మందుల ద్వారా కాకుండా ఎలోహీం శక్తిద్వారా స్వస్థతచేకూర్చేవాడై ఉంటాడు. 2రాజులు 5:10, 2రాజులు 1:6, లూకా 5:17, అ॥కార్య 19:12.
- బోధించుటలో నిన్న–నేడు–నిరంతరము ఒకే రీతిగా ఉంటాడు. బాహాటంగా, అధికారపూర్వకంగా బోధిస్తాడు. యోహాను 8:25, 18:20, మత్తయి 7:29.
- బైబిలు స్కూళ్లోను, సెమినరీల్లోను, కాలేజీల్లోను కాకుండా ఎలోహీం వద్దే నేర్చుకుంటాడు ఆయన ద్వారానే పంపబడతాడు, ఆయన బోధే చేస్తాడు. గలతీ 1:12, 1యోహాను 2:27, కీర్తన 119:97–102.
- ప్రమాణం చేస్తే నష్టం కలిగినా మాట తప్పనివాడై యుంటాడు. కీర్తనలు 15:4.
- అబద్ధపు భక్తులతోను–వేషధారులతోను రాజీపడడు. 1రాజులు 22:13,14
- ఘనులైన వారిని సహితం తప్పు ఒప్పించి ప్రత్యుత్తరం అడుగుతాడు. 1దిన 21:10–12, 2సమూ 12:7
- మనుష్యుల ఘనతకు, మహిమకు, అధికారాలకు లొంగక పొగడ్తలకు, సన్మానాలకు దూరంగా ఉంటాడు. యోహాను 5:14, 6:15, లూకా 11:27, సంఖ్యా 24:11, గలతీ 1:10.
- మనుష్యుల ఆజ్ఞలను, బెదిరింపులను ఖాతరు చెయ్యక, వారికి లొంగక, భయపడక, ఎలోహీంనే గురిగా పెట్టుకొని ప్రవచించే వాడిగాను బోధించే వాడిగాను ఉంటాడు. అ॥కార్య 5:40–42, ఆమోసు 7:16,17
- రౌద్రుడై ప్రధానులను, అధికారులను గద్దించగలడు, ఎదురాడగలడు. అవసరమైతే రాజులను, రాజ్యాధికారములను, వారి చట్టాలను దిక్కరించి ఎలోహీం ఆజ్ఞలను అధికారాన్ని ప్రవేశపెట్టగలడు. నెహెమ్యా 5:7, దానియేలు 3:16, 6:13, ఎస్తేరు 3:15.
- ఎలోహీం పేరుతో వ్యాపారం చేసేవారిని దెబ్బతీసేవాడై ఉంటాడు. మార్కు 6:16,17, అ॥కార్య 19:26
- చూస్తాడు, చెవియిచ్చి వింటాడు, కనిపెడతాడు. చిన్నవాడైనా పెద్దవారు తప్పు చేస్తుంటే చూస్తూ సహిస్తూ ఊరుకోడు. బుద్ధిచెప్పడానికి వెనుకాడడు. యోబు 32వ అధ్యాయము, కీర్తనలు 105:21
- జీతానికి అమ్ముడయిపోయి ఒకే సంస్థానంలో లేక ఒకే సంఘానికి కట్టుబడి ఉండడు. న్యాయాధి 18:19,20, కూలికి బోధించడు. మీకా 3:11, యోహాను 10:12.
- వినినా వినకపోయినా వర్తమానం ప్రకటించేవాడై ఉంటాడు. యెహెజ్కేలు 2:4, ప్రకటన 2:7,11,17,29, 3:6,13,22.
- నవ్వులపాలై, ఎగతాళి, అవమానములకు గురియైననూ నిందలు భరిస్తున్ననూ ఆయనను గూర్చి చెప్పకుండా ఉండలేనివాడై ఉంటాడు. యిర్మియా 20:7–9.
- చనిపోయే నరునికి, తృణమాత్రుడగు నరునికి, దేహమును మాత్రమే చంపగలిగే మనిషికీ, భయపడక ప్రాణమును ప్రియముగ ఎంచుకొనక ఎలోహీం కొరకు చావడానికి కూడా సంశయించనివాడై ఉంటాడు. లూకా 14:26, అ॥కార్య 21:13.
- ఎలోహీంనకు విరోధులయిన వాళ్ళతో సహవాసం గాని, స్నేహం గాని చెయ్యడు. వాళ్ళని దర్శించడు. 1సమూ 15:35, కీర్తనలు 139:21,22
- శత్రువులు చేతికి దొరికినా పగతీర్చుకొనక, ఆయన హస్తానికే వదిలేస్తాడు. వాళ్ళ కీడుకి ప్రతికీడు చేయక మేలు చేసి పంపించేస్తాడు. 1సమూ 26:8–11, 2రాజులు 6:21,22, అ॥కార్య 7:60, లూకా 23:34.
- తనకి జరగబోయే సంగతులను గూర్చి, ప్రమాదాలను గూర్చి ఎలోహీం ద్వారా హెచ్చరింపబడినవాడై ఉంటాడు. 2రాజులు 6:31–33, నెహెమ్యా 6:10–14, అ॥కార్య 21:10–15
- సాతాను తంత్రములను ఎరిగిన వాడై సాతాను సంబంధులను ఆత్మ వివేచన ద్వారా నమ్మేలా చేస్తాడు. 2థెస్స 2:11,12, న్యాయాధి 16:7–15, 1సమూ 20:6,28,29, కొన్ని కొన్ని పరిస్థితుల్లో తను ఎక్కడికి వెళ్ళేది ఏమి చేసేది ఎవరికీ చెప్పడు. నెహెమ్యా 2:12–16, మార్కు 9:30.
- ఒంటరిగా ఉండవచ్చును. అందరూ అతనిని వదిలెయ్యవచ్చును. అయినా బాధపడడు ఎలోహీం అతనికి తోడుగా, జంటగా ఉంటాడు. 1రాజులు 19:14, యిర్మియా 15:17, 2తిమోతి 4:16, యోహాను 6:67, 8:29, 16:32.
- నిజంగా ఎలోహీం కొరకు నిలబడేవారు మాత్రమే యావెజనునితో సహవాసం చెయ్యగలరు గాని చెత్తగాళ్ళు ఉండరు. యోహాను 6:37,44,65.

### యావెజనునికి వచ్చే శోధనలలో కొన్ని ముఖ్య పాత్రలు

| | |
|---|---|
| రక్తసంబంధులు పోషిస్తారు | రోమా 9:3., |
| సతీమణి, శ్రీమతి గారి ద్వారా, | యోబు 2:9, |
| స్నేహితులు | యిర్మియా 9:4, |
| తనబిడ్డలు | 1సమూ 30:6, 2సమూ 16:11. |
| పెద్ద అనుభవనీయులు అని చెప్పుకొనే దొంగ బోధకులు | 1రాజులు 13:18 |
| సహవాసానికి వచ్చేవారు | యహెూషువ 9:9,10 |
| సహెూదరులు | యోహాను 7:3, |
| బంధువులు, ఇంటివారు | మత్తయి 10:35–37. |
| బాలాకు లాంటి మిషనెరీలు | 2పేతురు 2:16, |
| అన్యస్త్రీలు | 1రాజులు 11:1–10, |
| దెలీలా లాంటి మోహకత్తెల వలలు | న్యాయాధి 16:1. |
| వేషదారులు. | గలతీ 2:13, |
| స్థిరపడి గర్వపడుట వలన | 2దిన 12:1, |
| సౌందర్యం తేజస్సు చూసుకొనుట వలన | యెహెజ్కేలు 16:15, 28:16,33:13, |
| స్వనీతి | యోబు 32:1, |

మొ॥గు వారి వలన దెబ్బతినే అవకాశం ఉంది. వీరందరినీ కనిపెట్టుకుంటూ పామువలె వివేకం కలిగి పావురము వలె నిష్కపటముగా ఉంటూ కుయుక్తిపరుల మధ్య యుక్తిగా జీవిస్తూ సాగిపోతాడు.

"ఏనాటికైనా నీకులా మారి పోతాను లేకపోతే నీకై ఆహుతైపోతాను" అన్నట్లుగా ఎలోహీం ప్రేమలో లీనమైపోతాడు. లోకాన్ని వదిలి ఆయనతో ఐక్యమైపోతాడు.

# గురువును పోలిన శిష్యుడు

శిష్యుడు తన బోధకునివలెను, దాసుడు తన యజమానునివలెను ఉండిన చాలును. మత్తయి 10:24 కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. మత్తయి 28:19
అపోస్తులులంతా సువార్త ప్రకటించి శిష్యులనే తయారు చేసారు. శిష్యుడనగా అవసరమైతే తన ప్రాణాన్ని సహితం తన గురువుకోసం పెట్టగలిగినవాడే లూకా 14:26–33. **శిష్యుడగుట ఎలా?** ఆయన వాక్యమందు నిలుచుటయే, సత్యమును గ్రహించుటయే. యోహాను 8:21; శిష్యులని తెలియబడుట ఎలా? ఒకని యెడల వేరొకడు ప్రేమగలిగి జీవించుటయే యోహాను 13:35; బహుగా ఫలించుటవలన శిష్యులగుదురని యోహాను 15:8 తెలియపరుస్తుంది.

శిష్యుడగుట అనగా సర్వం వదిలేసి, భారము భాద్యతలు విస్మరించి వాక్యానికి సరిపోని తప్పుడు సిద్ధాంతాలతో ఒక మిషనులో దూరి బ్రతకడం కాదు. పెళ్ళి చేసుకోనివారు గొప్ప శిష్యులని, పెండ్లి చేసుకున్నవారు శిష్యులు కాదని అసలేకాదు అ॥కార్య 21:8,9; 1కొరింధి 9:5, లేవీ 21:7–15. స్త్రీ సాంగత్యం వలన అపవిత్రులు కానివారంటే (ప్రకటన 14:4) ఇది శారీరక వివాహం గూర్చి గాని లేక వ్యభిచార, జారత్వం గూర్చిగాని చెప్పబడిన మాట కాదు. అపవిత్ర సంఘసిద్ధాంతాల వలన అపవిత్రులు కానివారని ప్రసంగి 7:26; గ్రీకులో ఈ మాట విడువబడిన సంఘాలకు సాదృశ్యంగా ఉంది. మహావేశ్య సిద్ధాంతాలైన త్రిత్వము, ఆదివారపు ఆరాధన, క్రిస్టమస్, లెంట్, వివాహం నిషేధించు సిద్ధాంతం. వాక్య వెలుగును గ్రహించని పరిశుద్ధాత్మ అనే భ్రమపరచు ఆత్మ పొందడం వాచ్‌నైట్ సర్వీసులు చేయడం, స్త్రీలు పురుషవేషం, పురుషులు స్త్రీ వేషం ధరించడం, కొన్నింటికి ఆత్మీయ అర్థం తీయడం, యూనిఫారమ్స్ ధరించడం, కమిటీ ద్వారా నడిపించబడడం, మూర్ఖత్వం, మూఢత్వమే గొప్ప ఆత్మీయత అనుకోవడం, వేరొకరిని వారి సంఘాలలో మాట్లాడనివ్వకపోవడం, మొ॥గు భ్రష్ట ఆలోచనలు కలిగి జీవించే వారు శిష్యులు కారు, మూర్ఖులు. మొట్టమొదట అంతియొకయలో శిష్యులు "మెస్సీయన్స్" అనబడిరి. అ॥కార్య 11:26 (క్రీస్తు అనే పదం తప్పు గనుక క్రైస్తవులు అనరాదు) వారు ఆ పట్టణములో సువార్త ప్రకటించి అనేకులను శిష్యులనుగా చేసిన తరువాత ...... శిష్యుల మనస్సులను దృఢపరచి అ॥కార్య 14:21,22,28; హెచ్చరించినట్లుంది. అపోస్తులులంతా శిష్యులనే తయారు చేసారు. అపోస్తులులకార్యములలో దీనిని మనం చూడగలం. అననీయ అను ఒక శిష్యుడు అ॥కార్య 9:10, దమస్కులో ఉన్న శిష్యులు 9:19; యరూషలేములోని శిష్యులు 9:26; సౌలుగారి శిష్యులు 9:25; 14:20; తబితా అను శిష్యురాలు 9ఽ36; తిమోతి అను శిష్యుడు 16:1; శిష్యుల సంఖ్య విస్తరించుట 6:1; అకయలోని శిష్యులు 18:27; ఎఫెస్సులోని శిష్యులు 19:1; కైసరునుండి వచ్చిన శిష్యులు 21:1; అందరూ శిష్యులే కనబడుచున్నారు.

శిష్యులు అనగా నామకార్థులు కారు. గురువును నిజముగా వెంబడించువారు. గురువు అడుగుజాడలను గుర్తెరుగువారు గురువు వలె మారువారు, గురువు చేయుపనులు చేయువారు. యోహాను 14:12లో మెస్సీయ చెప్పిన మాట చూద్దామా! ఇదే వాక్యాన్ని పోలి జీవించిన ఏలియాను వెంబడించిన ఎలీషాను, మెస్సీయను వెంబడించిన సౌలును చూద్దాము.

ఏలియాకు ఎంతోమంది శిష్యులు ఉండవచ్చును కాని ఎలీషా ఏలియాని వెంబడించుటలో వెనుదిరుగని శిష్యుడు. అందుకే ఎలిషా ఏలియా చేసిన పనులన్నీ చేసాడు. ఎందుకంటే ఎలీషాలో ఉన్న ఆత్మ ఏలియాలోనిదే.

1. ఏలియా–ఎలీషాలు ప్రయాణించుచూ యోర్దానుకు రాగా ఏలియా తన దుప్పటితో ఏటిని పాయలు చేసాడు. శిష్యుడైన ఎలీషా తిరుగురాకలో అదేపని చేసాడు. 2రాజులు 2:8 cp 2:14.
2. ఏలియా విస్తారమైన వర్షం వచ్చుచున్నదని చెపుతూ ఏడుమారులు పోయి తన పనివానిని చూడమన్నాడు. ఏడవమారు చూడగా చెయ్యి అంత మేఘం కనిపించింది, వర్షం వచ్చింది. అటులనే ఎలీషా నయమాననే కుష్ఠురోగిని ఏడుసార్లు యోర్దానులో స్నానం చెయ్యమన్నాడు. ఏడవమారు తన దేహం పసిపిల్లవాని దేహం వలె అయ్యింది. 1రాజులు 18:43,44, cp 2రాజులు 5:10–14.
3. ఏలియా సారెపతు విధవరాలు కుమారుడు మరణించగా మరళా బ్రతుకునట్లు చేసినరీతినే ఎలీషా షునేమీయురాలి కుమారుని విషయంలో చేసాడు. 1రాజులు 17:18–24 cp 2రాజులు 4:20–37.
4. ఏలియా–ఎలీషాను విడిచిపోయే సందర్భంలో ఎలీషా ఏలియాను చూసి "నా తండ్రీ! నా తండ్రీ! ఇశ్రాయేలువారికి రథమును రౌతులును నీవే" అని కేకలు వేసెను. ఎలీషా చనిపోవుచున్న సమయంలో ఇశ్రాయేలు రాజైన యెహెూషువ అదే విధంగా ఎలీషాని సంబోధిస్తూ ఏడ్చాడు. 2రాజులు 2:12, cp 2రాజులు 13:14.

శిష్యుడైన ఎలీషా తన గురువైన ఏలియా సారూప్యానికి వచ్చాడు. అటులనే అపోస్తులులంతా యషువమెస్సీయను పోలి జీవించి ఆయన చేసిన కార్యములే చేసి ఆయనవలె హతులైపోయారు. ఎలోహీం లోకమునకు వెలుగైనట్లుగా బాప్తిస్మమిచ్చిన యోహాను ప్రజలమధ్య మండుచున్న దీపమై ఉన్నాడు. (యోహాను 5:35) అపోస్తులుడైన సౌలును గలతీయులు యావె దూతవలెను, మెస్సీయ యషువ వలెను అంగీకరించిరి (గలతీ 4:14) మరి మనం ఎవరిని వెంబడిస్తున్నాం? ఎవరిలా తయారు అవ్వుచున్నాం? మనలో ఉన్న బీజం ఎవరిది? మనం నిజంగా గోధుమ గింజలే అయ్యితే గోధుమ గింజ అయిన మెస్సీయను పోలి (యోహాను 12:24) జీవించుదాం.

**- బ్రదర్. ఐజక్ ఇ. కుసుమ**

# ప్రభావము

యషువ –ఎవడో నన్ను ముట్టెను, ప్రభావము నాలో నుండి వెడలి పోయినదని, నాకు తెలిసిందనెను. లూకా 8:46, మార్కు 5:30.
అప్పుడు పేతురును యోహానును వారి మీద చేతులుంచగా వారు పరిశుద్ధాత్మను పొందిరి. అ॥కార్య 8:17, 9:17.
ప్రభావము అంటే ఒక రకమైన శక్తి, బలము, మార్పు చేయగల ఒక పదార్థము అని చెప్పుకొనవచ్చును. మెస్సీయ చూపులో, మాటలో, వ్రాతలో అధికారంలో, మౌనంలో, సమాధానం చెప్పడంలో, తాకడంలో, గద్దించడంలో, ప్రభావము కనిపిస్తుంది. మీరు బైబిలును ధ్యానించి చదవండి. తెలుస్తుంది.

ప్రియురాలు తన ప్రియుని చేతిని తలుపుసందులో చూడగనే ప్రభావం చెందింది. ఆయన మాట వినగానే సొమ్మసిల్లింది. పరమ 5:4,6, అది ఆయన రేపిన ప్రభావం మాత్రమే.

పేతురు నీడలో ప్రభావం ఉంది గనుకనే ఆయన నీడపడితే చాలు రోగులు బాగుపడతారని ఆయన నీడలో రోగులను ఉంచారు. అ॥కార్య 5:15,16.

సౌలుగారి శరీరమునకు తగిలిన చేతి గుడ్డలైనను, నడికట్లయినను రోగులయొద్దకు తెచ్చినప్పుడు రోగులు స్వస్థత పొందారని బైబిలు చెబుతుంది. అ॥కార్య 19:12. సౌలు శరీరమునకు తగిలినవి, ఆయన శరీరంలో ఉన్న ప్రభావము.

మందసము మోసే యాజకుల కాళ్ళు యెరికోకు తగలగానే నీళ్ళు నిలిచిపోయాయని వ్రాయబడివుంది. యెహెూషువ 3:13–17. కాళ్ళు తగలగానే ప్రభావం కనిపిస్తుంది. ప్రవక్త శవంలో ప్రభావం గూర్చి చదవండి 2రాజులు 13:20,21. ఆఖరికి శవానికి కూడా ప్రభావం ఉన్నప్పుడు బ్రతికి ఉన్న మనం ఏ ప్రభావం కలిగి ఉన్నాము?

ప్రేమకు ప్రభావం ఉంది, శత్రుత్వానికి ప్రభావం ఉంది. నులివెచ్చని బ్రతుకుకే ప్రభావం లేదు. అన్నీ తెలిసి వెనక్కి పోయిన వాళ్ళకీ ప్రభావం ఉండదు. హెబ్రీ 6:4–8. అపోస్తులుడైన సౌలు ఎవరినీ లెక్కచెయ్యని వాడైననూ, దేనికీ ప్రలోభపడని వాడైననూ, అపోస్తులులకి సహితం తీసుపోని వాడైనప్పటికీ, "తీతు కనబడనందున నా మనస్సులో నెమ్మదిలేదు." 2కొరింధి 3:12,13 అని అంటున్నాడు. సువార్త ప్రకటించడానికి త్రోయకు సౌలు వచ్చాడు. మంచి సమయం కూడా ఉంది. అయినా తీతులేని లోటు వలన మనస్సులో నెమ్మదిలేక మాసిదోనియకు వెళ్ళినట్లు మనం చదవగలం. It is an interlink inspiration. సహెూదరుల మధ్య ఉన్న అవినాభావసంబంధం అలాంటిది. వీరు ఒకరికి ఒకరు ఇన్స్పిరేషన్. మాసిదోనియలో తీతును చూడగానే సౌలుగారికి సంతోషం చదవండి. 2కొరింధి 7:5–7, 8:16–24, 12:17,18 సౌలు, సీల సూపర్ జంట. సౌలుకీ మార్కుకీ కుదరని మంట మనకు తెలిసిందే. ఒకే ఆత్మ కలిగి ఉన్నవారి హృదయాలు ఎలా ఉంటాయంటే:

యోనాతాను హృదయము దావీదు హృదయముతో కలిసిపోయెను. ఇంగ్లీష్‌లో KNIT అంటే అల్లుకుపోయెను అని ఉంది. అందుకే దావీదును ప్రాణస్నేహితునిగా ప్రేమించి దావీదుకి అనేకమైన విషయాల్లో సహాయం చేసాడు. ప్రమాదాల నుండి తప్పించేవాడు. 1సమూ 18:1–5, 20:17,42, పాపం! యోనాతాను దావీదు కోసం వాళ్ళ తండ్రి దురాత్మపూర్ణుడైన సౌలు ద్వారా తిట్లు తినేవాడు. (ప్రేమించిన వ్యక్తికోసం తిట్లు తినడంలోను, బాధలుపడడంలోను ఎంతో ఆనందం ఉంటాదిలెండి) అందుకే యోనాతాను చనిపోయినప్పుడు దావీదు ఒక విలాపగీతం వ్రాస్తూ –

"నీవు నాకు అతిమనోహరుడవై యుంటివి నీ నిమిత్తము నేను బహు శోకము నొందుచున్నాను. నాయందు నీకున్న ప్రేమ బహు వింతైనది స్త్రీలు చూపు ప్రేమకంటెను అది అధికమైనది." 2సమూ 1:26.

అందుకే ఒకే ఆత్మ కలిగిన సహెూదరుల ఐక్యత, ప్రేమ ఎంతో విలువైనది. 99మంది కపట సహెూదరులకన్నా ఒకే ఒక మంచి స్నేహితుడు, ఉంటే చాలదా? భూలోకమును తలక్రిందుచేసే సహెూదరులు కావాలి.

సీలయు తిమోతియు మాసిదోనియనుండి వచ్చినప్పుడు సౌలు వాక్యము బోధించుటయందు ఆతురత గలవాడై యషువయే మెస్సీయని యూదులకు దృఢముగా సాక్ష్యమిచ్చుచుండెను. అ॥కార్య 18:5

నా గుడారమును త్వరగా విడిచిపెట్టవలసి వచ్చునని యెరిగి, నేను ఈ గుడారములో ఉన్నంతకాలము ఈ సంగతులను జ్ఞాపకం చేసి మిమ్మును రేపుట న్యాయమని యెంచుకొనుచున్నాను. 2పేతురు 1:14, చూసారా పేతురు గారి భావాలు, ఉద్దేశ్యం?
మన ప్రభావం ఏది? ఎంతవరకు? మన ఇన్స్పిరేషన్ ఎవరు? ఎంతవరకు? నేడైన మిమ్మును మీరు స్వపరీక్ష చేసుకోండి. మీ ప్రభావాన్ని అనేకమంది మీద పడేలా చేయండి. షలోం.

**- బ్రదర్. ఐజక్ ఇ. కుసుమ**

# యషువ మెస్సీయ కాడా? - 5 సీరియల్

బ్రదర్. ఐజక్ ఇ. కుసుమ

అదోనై ఇకాద్ అంటే దేవుడు ఒక్కడే అని అర్థం. ఈ నిజం దయ్యాలకు కూడా తెలుసు (యాకోబు 2:19) ప్రపంచంలో మతగ్రంథాలు చదివేవారు కాకుండా, ఎవరిని అడిగినా దేవుడు ఒక్కడనే ఒప్పుకుంటారు. ఆఖరికి క్రైస్తవులు కూడా దేవుడు త్రిత్వమై ఉన్నాడని అంటూనే ఒక్కడే అంటారు. గనుక దేవుడు ఒక్కడే అని బోధించుట సర్వసాధారణమైన బోధ. అదేదో గొప్ప సత్యమైన బోధ అని, అది ఎవరికీ తెలియదు అని అనుకోవడం కేవలం భ్రమ మాత్రమే. క్రిందటి సీరియల్స్‌లో యావె-యషువ ఒక్కడే అని చూపించుట కూడా జరిగినది.

యషువ మెస్సీయ నామమును సవాలు చేయుచున్న సాతాను సంబంధులైన యషువ మెస్సీయ కాదు అని బోధించుచున్నవారు; యావె వేరు-యషువ వేరు అని చెప్పుచున్నారు. యావె తన కార్యములన్నీ ఎవరిద్వారానో చేయిస్తాడట గాని యావె స్వయంగా చేయడని తోరా ఎరుగని యూదులు, అన్యజనులైయుండి యూదులవేషం వేసిన సాతాను సునగోగు వారు చెప్పుచున్నారు.

- ఆదాము అవ్వలను తయారు చేసింది ఎవరు? యావె కాదా!
- నరులు కట్టిన గోపురము చూడడానికి దిగివచ్చినది ఎవరు? యావె కాదా!
- అబ్రహామును దర్శించినది ఎవరు? యావె కాదా!
- మోషేకు వెనుకభాగము చూపించినది ఎవరు? యావె కాదా!
- సీనాయి పర్వతముమీదికి దిగివచ్చినది ఎవరు? యావె కాదా!

ఈ గుడ్డి బోధకులకు అసలు తోరాయైనా సరిగ్గా తెలుసా? యషువను మెస్సీయగా అంగీకరించని మూర్ఖులైన యూదులు మొదటి శతాబ్దంలోనే అపోస్తలుల బోధకు విరోధంగా లేచి చాలా నీచమైన కార్యాలు చేసారు. యషువపై తిరుగుబాటు యావెపై ఎంతో భక్తి అన్నట్లు భ్రమపడ్డారు. కాని యషువ ఆ నీచమైన యూదులను ఖండించి, బుద్ధి చెప్పి పంపించెడివాడు. ఆఖరికి వారు ఎంతో ఘనమైనదిగా చెప్పుకునే వారి ఆలయము సర్వనాశనం అవ్వుతుందని ప్రవచించాడు, శపించాడు. అటులనే అది A.D70 లో కూల్చివేయబడినది. ఆనాటి నుండి నేటివరకు ఈ మహా గొప్ప భక్తి నటిస్తున్న దొంగ యూదులకు ఆలయమే లేకుండా పోయింది. బ్రతుకుతెరువు కొరకు అక్కడక్కడ సునగోగులు(సమాజమందిరములు) కట్టుకొని క్రైస్తవులలాగే ప్రార్థనలు చేసుకుంటూ క్షమించబడ్డాము అనే భ్రమలో ఉండి జీవిస్తున్నారు. కనీసం క్రైస్తవులకు మెస్సీయ బలిద్వారానైనా పాపములు క్షమించబడుచున్నవి గాని యూదులని, ఇశ్రాయేలీయులని గొప్ప చెప్పుకుంటున్న వీరి పాపములు క్షమించబడకుండా భ్రమపర్చబడుచూ అగ్ని గుండమునకు సిద్ధమవుతున్నారు. పరమతండ్రియైన యావె ఏర్పాటు చేసిన రక్షణ సంకల్పమును నిరాకరించి బాప్తీస్మమును పొందకుండా నిరాకరించి(లూకా 7:30) యషువను మెస్సీయగా నమ్మకుండా నాశనమునకు నడిపించబడుచున్న ఈ మోసకరమైన యూదులు యషువ పుట్టుకనుండి మరణము, పునరుత్థానము వరకూ తోరాలో వ్రాయబడిననూ, అవి ఈ గుడ్డివారికి కనబడక ఒకవేళ కనబడినా వాటికి వేరే తప్పుడు అర్థములు, వంకర భావములు చెప్పుకుంటూ నాశనపాత్రుల్లా తయారయ్యారు. సత్యమునకు అడ్డం చెప్పడం(అ॥కార్య 13:45) ఈ మూర్ఖులకు అలవాటయ్యింది. ఒక మూర్ఖుడు యెషయా గ్రంథము 53వ అధ్యాయం ఇశ్రాయేలు దేశం కొరకు వ్రాయబడింది అన్నాడు. యెషయా గ్రంథం 53వ అధ్యాయం వారు సబ్బాతులలో చదివే హఫ్తారా నుండి కూడా తొలగించారు. యెషయా 53:5 ప్రకారం ఏ ఇశ్రాయేలీయుడు పొందిన గాయముల ద్వారా ఇతరులకు స్వస్థత కలుగుతుంది? అని అడిగితే సమాధానము లేదు. ప్రతీ ప్రవచనానికి తప్పుడు అర్థాలు చెప్పడం, అవి వాటికి సంబంధించినవి కావు అనడం ఈ మూర్ఖులకు అలవాటు అయ్యింది. యషువ పై నిందలు ప్రకటించడం, అపోస్తలులను దూషించడం, వారి వ్రాతలను ఎవరో వ్రాసారని నమ్మించడం ఇవి ఈ మూర్ఖులు చేసేపనులు. 39 పుస్తకాలలో ఉన్న విషయాలను ఎవరో యషువకు ఆపాదించేసారని వీరి ఏడుపు. ఎవరు ఆపాదించారు అని అడిగితే సమాధానముండదు. ఎంతసేపూ యషువ మాటల్లో అపోస్తలుల వ్రాతల్లో తప్పులు వెతకడం చూస్తారు గాని సత్యం మాత్రం గ్రహించని అంధకారస్థితిలో ఉండి దేశదిమ్మరుల్లా ఊరూరా తిరుగుచూ యషువ మెస్సీయ సమాజములను పాడుచేయ ప్రయత్నించుచున్నారు.

యషువ మెస్సీయ పుట్టేసరికి ఇశ్రాయేలీయులు రోమీయుల పరిపాలన క్రింద ఉన్నారట. ఆయన వచ్చేసి వీళ్ళని విడిపించేసి, శత్రుసమూహాలను పారదోలేసి వీళ్ళకి రాజ్యం అనుగ్రహించేస్తాడని ఎదురుచూసారట. అలా జరుగలేదు గనుక ఆయన మెస్సీయ కాదు అనే ఫిక్స్‌డ్ ఫెయిత్‌కి వచ్చేసి భ్రష్టులైపోయారన్నమాట. పాపవృక్షపు పండ్లు తినిన అవిధేయులైన యూదులను వెంబడించుచున్న అన్యులు వారి బాటనే నడుస్తూ యషువమెస్సీయకు విరోధులుగా నడుచుచున్నారు. తోరాలో వ్రాయబడిన ప్రవచనములు అర్థం కాక, వాటి కాలములు-సమయములు తెలియక, వాటిని తప్పుగా వారు ఆపాదించుకుంటూ, ఊహించుకుంటూ, పగటికలలు కంటూ మెస్సీయ కొరకు ఎదురుచూచి మోసపోయిన యూదులకున్న జ్ఞానమెంత? స్త్రీ-పురుషుల కలయిక వలన మెస్సీయ పుడతాడని చెప్పడం ఎంత మూర్ఖత్వమో లేఖనములెరిగిన మనకు తెలుసు. మెస్సీయ వివాహం కూడా చేసుకుంటాడట. ఎంత భ్రమలో ఉన్నారో చూడండి ఈ అంధులైన మూర్ఖయూదులు. యషువ మెస్సీయ ద్వారా శపించబడిన ఈ యూదయ జనాంగము యషువే మెస్సీయ అని అంటేనే గాని వారికి రక్షణ లేదని లేఖనములు ఖండితముగా బోధిస్తున్నాయి మత్తయి 23:37-39.

యెహెజ్కేలు 18:4,20, కీర్తనలు 49:7, ద్వితీ 24:16 చూపించి ఎవని పాపమునకు వాడే మరణిస్తాడని బోధిస్తున్న ఈ మూర్ఖులకు తెలిసిన తోరా ఏమిటి?ఎవని పాపమునకు వాడే మరణిస్తే:

1. ఆదాము చేసిన పాపమునకు మనమెందుకు చావాలి?
2. హవ్వమ్మ చేసిన పాపమునకు స్త్రీజాతి ఎందుకు ప్రసవవేదన అనుభవించాలి?
3. ఆకాను, గెహాజీ చేసిన పాపమునకు అతని సంతానము ఎందుకు శిక్షించబడాలి?
4. ఒకరి దీవెన ఇంకొకరికి, ఒకరి శాపము వేరొకరికి రాలేదా? అప్పుడు ఈ సిద్ధాంతం తప్పుకాలేదా?

పరమతండ్రియైన యావె ఏ సందర్భములో చెప్పిన మాటను ఏ సందర్భానికి వాడుతున్నారో చూడండి ఈ నీచ యూదులు. ఏమిటీ! ఈ చెత్తయూదులకు తెలిసిన తోరా జ్ఞానము? ఏమిటి! యషువ యూదుడు కాడా? ఏమి మూర్ఖత్వము? దేవునికి వంశావళి లేదంటావు. అంటే నీవు యషువను దేవుడని అంగీకరిస్తున్నావా? నీకు కళ్ళు పొరలు కప్పిఉన్నాయి. అసలు గోత్రాలు ఎవరిని బట్టి లెక్కించారో నీకు తెలుసా? తోరాలో చదివి చెప్పు. పురుషుడు-స్త్రీ ఇద్దరూ వేరు వేరా? లేక ఇద్దరూ ఒక్కరా? తోరా ప్రకారంగా చెప్పు సమాధానం. తోరాలో ఒకచోట పురుషులు లేని కుటుంబానికి ఆస్తి పంచారు. అప్పుడు ఆ ఆస్తి స్త్రీలు పొందారా లేక మరెవరైనా పొందారా? వాళ్ళు ఏ గోత్రానికి చెందినవారు చెప్పు. మరీ అంత నీచత్వానికి ఒడిగట్టకు, నాశనమైపోతావు. యూదుల రాజుగా పుట్టినవాడెక్కడ? (మత్తయి 2:2) అని జ్ఞానులు అంటుంటే, అజ్ఞాని,అంధుడవైన నీవు ఆయనను యూదులకు రాజు కాదు అంటున్నావు. నీవు ఎంత అంధకారములో కూరుకుపోయావో నీకు తెలుస్తుందా? ప్రపంచంలో ఎంతమందిని తన శక్తితో మార్పుచేస్తూ, ఎందరి జీవితాలల్లోనో వెలుగు నింపుతున్న యషువను చూడలేని అంధుడా! ముందు నీవు మారుమనస్సు పొందు. నేడు నీవు సంపాదించిన ఆస్తి, కట్టిన సునగోగు(సమాజమందిరము) ఊదే బూరలు, తిరిగే వాహనము యషువయే మెస్సీయ అని నమ్మి యిచ్చిన వ్యక్తులవి. నీవు వారిని మోసం చేసి సంపాదించిన ఆస్తి అది. నీవు నిజంగా నిజాయితీ పరుడవైతే: తోరాలో సవాల్ విసిరిన మోషే వలెను (సంఖ్యా 16:15) సమూయేలువలెను (1సమూ 12:2-4) దావీదు వలెను (2సమూ 12:4) తిరిగి వాళ్ళ ఆస్తి వాళ్ళకు ఇచ్చేస్తావా? యషువ మెస్సీయ నామం వాళ్ళు కుక్కలు అనీ, నీవేదో యూదయ తల్లిదండ్రులకు పుట్టినట్లు ప్రగల్భములు పలుకుచున్నావే? అన్యుడవైన నీవు సున్నతి పొందినంత మాత్రాన యూదుడవైపోతావా? ఏమి! యషువ మెస్సీయ కాదు అని బోధించే ఎవడూ నీకు ఆస్తియిచ్చి సునగోగు (సమాజమందిరం) కట్టియివ్వడా? కుక్కల ఆస్తే నీకు కావాలా? కుక్కల సొమ్ముతోనే గదా నీవు సునగోగు కట్టింది? ఇక్కడ నీకు నీతి ఎక్కడుంది? తోరాలో భక్తుల సవాల్ చూపించాను గదా! నీ సవాల్ వారికి వలె ఎందుకు లేదు?

ఏమిటీ! పత్రిక రిజిస్ట్రేషన్ లేదన్నానని బాధపడిపోతున్నావు. ఆస్తిమాత్రం తొందరగానే నీ పేరున రిజిస్ట్రేషన్ చెయ్యించుకున్నావు. సత్యానికి రిజిస్ట్రేషన్ అవసరం లేదా ఆస్తికి మాత్రం కావాలా? నీకు ఆస్తి ముఖ్యమా? సత్యము ముఖ్యమా? అసలు సత్యము అంటేనే యషువ మెస్సీయ. యషువ మెస్సీయను ఎరుగని నీకు సత్యమేమి తెలుసు? నీ సోది బోధ సాతానుకు ఇష్టమేమో గాని మేమెవరమూ నీ సాతాను బోధను ఇష్టపడం.

యషువ యూదుడు కాకపోతే సున్నతి ఎలాచేసారు? సమాజమందిరాల్లో ఎలా బోధించనిచ్చారు? బోధకుల మధ్య కూర్చుని ఎలా ప్రశ్నించనిచ్చారు? పండుగలలో ఎలా బోధింపనిచ్చారు? వస్త్రపు చెంగు పట్టుకున్న స్త్రీ ఎలా స్వస్థత పొందింది? అనేకులకొరకు యషువ చనిపోతాడని ఆనాటి ప్రధానయాజకుడు ఎలా ప్రవచించాడు? (యోహాను 11:49-53) పిచ్చివాడా! పిచ్చిముదరక ముందే యషువను మెస్సీయగా అంగీకరించు. ఇంతవరకు నీవు వ్రాసిన పత్రికలన్నీ నెట్‌లో కాపీ చేసి వ్రాసినవే. నీ అంతట నీవు స్వంతంగా వ్రాసినది ఒక్కటి కూడా లేదు. ఇంటర్నేషనల్‌గా వాటిపై అనేకమంది స్పందించి, సమాధానములు వ్రాసిన వాటినే సమకూర్చి నీ తప్పుడు బోధను అరికట్టడానికి నీ కొరకే ఒక ప్రత్యేకమైన వెబ్‌సైట్ (www.yahshuaismessiah.hd1.in) తయారుచేసి పెట్టాను. నీ చెత్త ప్రశ్నలన్నిటికీ సమాధానములన్నీ అక్కడ ఉన్నాయి. పోయి చూసుకోమని నీకు, నీ అనుచరులకు SMS కూడా పంపాను. అయినా నీవు స్పందించక పనికిమాలిన వ్రాతలు వ్రాస్తున్నావు. పోని ముఖాముఖిగా రా! వస్తాను అని అక్కడుంటే ఏమిటి? ప్రేమతో మాట్లాడతానని పత్రికల్లో వ్రాసుకుంటున్నావుగదా! నీవు ఎంత గొప్ప ప్రేమామయుడవో అదీ చూస్తాను. గనుక త్వరగా రా. నీవు ఎంత ట్రిక్-మాస్టర్‌వో పబ్లిక్‌కి తెలియకపోవచ్చు గాని, నీ గురించి అంతా నాకు తెలుసు. యషువ మెస్సీయ నీ అంతరంగాన్ని నాకు చూపించాడు. నిన్ను గూర్చి ప్రతీ విషయంలోనూ నేను ప్రార్థనాపూర్వకంగా పరమతండ్రిని అడుగుతున్నాను. ఆయన నాకు నీ విషయమంతా బయలుపర్చాడు. గనుక నిన్నుగూర్చి గాని, నీ తప్పుడు బోధనుగూర్చి గాని నాకేమీ చలనం ఉండదు. నిజమే మాది ఫిక్స్‌డ్ ఫెయిత్ : నీవు 10 సం॥రాలు యషువయే మెస్సీయ అని బోధించావు. ఇప్పుడు కాదంటున్నావు. ఇంకో 10 సం॥రాలు పోయాక తప్పు అయ్యిపోయింది, పొరపాటైపోయింది, సాతాను నన్ను అలా తీసుకుపోయి నాశనం చేసింది అని అనవని నమ్మకమేమిటి? అప్పుడు నిన్ను నమ్మిన వాళ్ళంతా ఏమౌతారు? ఏమవ్వాలి? ఫిక్స్‌డ్ ఫెయిత్ తప్పు అయితే ఇప్పుడు నీ ఫెయిత్, నీ సున్నతి ఏమిటి? ఫిక్స్‌డా? కాదా? అప్పుడు నీవూ తప్పేగదా! నీ లాజిక్‌లు, మేజిక్‌లు నాదగ్గర పనిచెయ్యవు. నీవు కేవలం తప్పించుకోవడానికి కుప్పిగంతులు వేస్తున్నావు తప్ప, నీ దగ్గర అసలు సరుకు లేనేలేదు. సాతాను తెలివితేటలు మాత్రం కావలసినన్ని ఉన్నాయి. నీ దగ్గరున్న ఆధారాలు అన్నీ పట్టుకొని రా. నీతో ముఖాముఖీగా మాట్లాడతాను. నీవు ఎక్కడ పడిపోయావో, ఎలా చెడిపోయావో నేను వాక్యం ద్వారా చూపిస్తాను నీవు ఆలస్యం చేయక తొందరగా రా.

లేవీ 23వ అధ్యాయం ప్రకారం పస్కా నీసాను 14వతేదీ అంటే 13వ తేదీ సాయంత్రం నుండి 14వ సాయంత్రం వరకూ: ఇశ్రాయేలీయులు ఐగుప్తునుండి ఏరోజు బయలుదేరి వచ్చారో కూడా నీకు తెలియదా? చదువు సంఖ్యా 33:3. ఇది నీకు అర్థం కావాలంటే నీసాను 14 నుండి 21 వరకూ టేబుల్ గీసుకొని ట్రైచెయ్యి. 14 అంటే 15 అనీ, 15 అంటే 16 అనీ సొల్లు, చెత్త, సోది వ్రాతలు వ్రాయకు. నీ తప్పుడు బోధను ఋజువు చేసుకోవడానికి తప్పుడు యూదుల పస్కాను తోరా నుండి కాకుండా క్రొత్తనిబంధన నుండి ఋజువు చేయప్రయత్నిస్తున్నావు. అందుకే నీవు కుప్పిగంతులు వేస్తున్నావు అంటున్నాను.

ఏమిటీ! నిత్యజీవితంలో ప్రవేశించాలంటే ఆజ్ఞలు గైకొంటే సరిపోతాయా? మరి ఇశ్రాయేలీయులు ఆజ్ఞలు గైకొంటూనే బలులు కూడా అర్పించారే: అదేమిటి? బలులు దేనికి అర్పించారు? ఆజ్ఞలు దేనికి పాటించారు? నీకు వివరంగా నేను చెప్తాను గదా! తొందరగా వచ్చెయ్యి. ఆజ్ఞలు దేనికో, బలులు దేనికో చెప్తాను కదా!

ఏమిటీ! పాపప్రాయశ్చిత్తార్థ దినముననే పాపమునకు ప్రాయశ్చిత్తము కలుగుతుందా? మిగతారోజుల్లో కలగదా? తోరా అలాగే చెప్తుందా? అలాంటప్పుడు ఈ పాపమునకు ఈ బలి, ఆ పాపమునకు ఆ బలి అని ఎప్పుడు పడితే అప్పుడు బలులు అర్పించమని చెప్పిన యావె మాట అబద్ధమా? లేక యాజకులు ప్రజల పాపం కోసం ఎప్పుడు బడితే అప్పుడు బలులు అర్పించడం తప్పా? తోరాలోనే చూద్దాం. నీవు ఏదో పెద్ద తోరాను పారాయణం చేసిన ప్రొఫెసర్‌లా మాట్లాడుతున్నావు. పస్కా పండుగలో కుటుంబానికి ఒక గొఱ్ఱెపిల్లను వెయ్యాలా? లేక సునగోగులో ఉన్న వాళ్ళంతా కలిసి ఒక మేకపిల్లను వేసుకుని తినాలా? (నిర్గమ 12:3-6) మొన్న పస్కాకి తమరు చేసింది తోరాకు సరిపోతుందా? అప్పుడు మీరు చేసింది పస్కా పండుగా? లేక పాపపు పండుగా? గనుక వెక్కిరించకు వెక్కిరించబడతావు. నీవు మమ్ములను విమర్శించడానికి గాని, వెక్కిరించడానికి గాని సరిపోవు.

నేను గుడ్డిబోధకుడనో-నీవు గుడ్డిబోధకుడవో తేల్చుకుందాం గనుకనే రమ్మంటున్నాను. అల్మా-బెతుల్లా సంగతి, నీదగ్గర ఉన్నా హెబ్రీ బైబిల్ పట్టుకొని రా. నాదగ్గర 90 తర్జుమాలు గల బైబిళ్లు ఉన్నాయి. గనుక తేల్చుకుందాం. ఉమెన్స్ కాలేజీ అంటారు అంటే అక్కడ పెండ్లి అయిన వారే చదువుతున్నారు అని కాదు, కాని అక్కడ ఎక్కువ శాతం పెండ్లికాని కన్యకలే చదువుతారు. అయినా దానిని ఉమెన్స్ కాలేజీ అంటారు గాని వర్జిన్స్ కాలేజి అని అనరు. అలాగే నీవు వ్రాసిన యంగ్ ఉమన్.

నిజమే నీవు వ్రాసినట్లే మాకు అ....ఆ...లు రావు. నీదగ్గర నేర్చుకుందామనుకుంటున్నాము. అందుకేగదా? నిన్ను రమ్మని ఆహ్వానిస్తున్నాము. కాని నీవు రావడం లేదు. నీ దగ్గర 365 మెస్సీయ ప్రవచనాలు ఉన్నాయని వ్రాసావు. దయచేసి అవి నాకు పంపించు. లేదా ఏ నెట్‌లో ఉన్నాయో ఆ వెబ్‌సైట్ ఇవ్వు. నీవు అదేమాట మీద నిలబడు మన వివాదం చాలా తొందరగా పరిష్కరించబడిపోతాది. ముగ్గురు దేవదూతలు అబ్రహాము దగ్గరకు వచ్చారని (ఆది 18:1) వ్రాసావు. అది సుద్దతప్పు. నీవు చూసుకోమన్న (**ది బుక్ ఆఫ్ రాషి**) లో చూస్తే హషేమ్+ఇద్దరు యావె దూతలు వచ్చినట్లు (ఆది 18వ అధ్యాయం) తెలుపుతుంది. గనుక నీవు వ్రాసినది అబద్ధమని ఋజువైనది. ప్రూఫ్ కావాలా, అయితే చూసుకో.

Genesis 18:1 And **HaShem** appeared unto him by the terebinths of Mamre, as he sat in the tent door in the heat of the day;

Genesis 18:33 And **HaShem** went his way, as soon as He had left off speaking to Abraham, and Abraham returned unto his place (**The Book of Rashi**) Rashi (Rabbi Shlomo Yitzchaki) (1040-1105 C.E.)

పెంతెకోస్తు పండుగ లెక్కలు నీకంటే ముందుగానే మేము వ్రాసి మా వెబ్‌సైట్లో పెట్టాము. నీ లెక్కలు తప్పు. పోయి మా వెబ్‌సైట్‌లో చూసుకొని నీ వ్రాతలు సరిదిద్దుకో. పెంతెకోస్తు పండుగ ఆదివారం కాకుండా చేయువాడు పరమతండ్రి ఆజ్ఞకు విరుద్ధంగా చేయువాడే. గనుక ఆ విషయంలోనూ నీవు వాక్య విరుద్ధమైనవాడవే.

లేవీ 23వ అధ్యాయంలో పరమతండ్రియైన యావె సెలవిచ్చిన:

1. నియామకకాలములు హెబ్రీలో మోయద్
2. పరిశుద్ధసమాజకూడిక హెబ్రీలో కోదేష్ మిక్రా అని వ్రాయబడినవి. నీసాను 14న పస్కా అయితే 15వ తేదీ కోదేష్ మిక్రా అని హెబ్రీ బైబిల్ చెపుతుంది. అంటే పరిశుద్ధసమాజపు దినము అని అర్థం. నీవు అనుకున్నట్లు లేక భ్రమించుచున్నట్లు అది విశ్రాంతిదినం కాదు. నీలాంటి సమాధానమునకుకర్త కాని మేధావులు ఉండి కన్ఫ్యూజ్ చేస్తారనే పరమతండ్రి అక్కడ కోదేష్ మిక్రా (పరిశుద్ధసమాజపు దినము) అని వ్రాయించాడు. అదే విధంగా 21వ తేదీ కూడా కోదేష్ మిక్రా అన్నాడు. చూడు ఈ ఆధారం.

Le 23:7 In the first <ri'shown>day<yowm>ye shall have and holy<**qodesh**> convocation<**miqra'**>: ye shall do <'asah>no servile<'abodah>work<m@la'kah>therein. Lev 23:8 But ye shall offer<qarab>an offering made by fire<'ishshah>unto the LORD<Yahweh>seven<sheba'>days<yowm>:in the seventh<sh@biy'iy>day<yowm>is an holy<**qodesh**>convocation<**miqra'**>:ye shall do<'asah>no servile<'abodah>work<m@la'kah>therein.

మరళా పర్ణశాలల పండుగ మొదటి దినమునకు ఆఖరి దినమునకు హెబ్రీలో షబ్బాత్ అని వ్రాయించాడు. ఇదిగో ఆధారం బాగా చూసుకో. నీవు ఏదో పెద్ద హెబ్రీ పండితుడిలా ఫీలయ్యిపోతున్నావు గదా!

Le 23:39 Also in the fifteenth<chamesh><'asar>day<yowm>of the seventh<sh@biy'iy>month<chodesh>,when ye have gathered<'acaph>in the fruit<t@buw'ah>of the land<'erets>,ye shall keep<chagag> a feast<chag.unto the LORD<Yahweh>seven<sheba'>days<yowm>:on the first<ri'shwon> day<yowm> shall be a Sabbath<**shabbathown**>, and on eighth<sh@miyniy>day<yowm>shall be a Sabbath<**shabbathown**>

గనుక పెంతెకోస్తు పండుగ లెక్కపెట్టడానికి విశ్రాంతి దినమునకు మరుదినము అంటే నీసాను 16 కాదని ఖచ్చితంగా ఋజువు అవ్వుతుంది. గనుక తప్పుడు లెక్కలు కట్టి మమ్ములను విమర్శించడానికి నీవు సరిపోవు. పరమతండ్రియైన యావె సమాధానమునకే కర్త గాని నీకులా అల్లరికి (కన్ఫ్యూజన్‌కి) కర్తకాడు. వాక్యంలో స్థిరంగా ఉన్నవారినెవరినీ నీలాంటి అస్థిరులు కలవరపరచలేరు. "ది బుక్ ఆఫ్ రాషి" అని అంటున్నావు కదా! అది కూడా చూడు.

Lev 23:7 In the first day ye shall have **a holy convocation**; ye shall do no manner of servile work.

Lev 23:8 And ye shall bring an offering made by fire unto HaShem seven days; in the seventh day is **a holy convocation**; ye shall do no manner of servile work.

Lev 23:39 Howbeit on the fifteenth day of the seventh month, when ye have gathered in the fruits of the land, ye shall keep the feast of HaShem seven days; on the first day shall be **a solemn rest**, and on the eighth day shall be **a solemn rest (The Book Of Rashi)**

అబ్రహాము దగ్గరకు హషేమ్ (పరమతండ్రి) వస్తే, నీవేమో షేము వచ్చాడని వ్రాసావు. అంటే హషేమ్ అనే హెబ్రీమాటకు కూడా నీకు అర్థం తెలియదని నీ వ్రాతలు ఋజువుచేస్తున్నాయి. హషేమ్ అంటే పరమతండ్రి అని యిప్పుడైనా గ్రహించు. లేకపోతే నీ బ్రతుకే ఒక పెద్ద షేమ్ అయ్యిపోతాది. చూడు నేనే పెద్ద విమర్శకుడను. నీవు నన్ను విమర్శించాలంటే ఆదారాలతో సహా చూపించి విమర్శించడం నేర్చుకో. స్కిన్ తోరాలో ఉందని, ది బుక్ ఆఫ్ రాషి లో ఉందని, యాషేరు గ్రంథమని, సిద్దూర్ అని చెత్త వ్రాతలు వ్రాయకు. ఇవేమీ నేనెరుగని గ్రంథాలు కావు. అవి అన్నీ నా దగ్గర ఉన్నాయి. ఇంటర్నేషనల్‌గా జరిగిన డిబేట్స్ అన్నీ నేను విన్నాను, చదివాను. గనుక నా దగ్గర నీవు తోక జాడించకు, కట్ అయ్యిపోతాది. నీ కాపీ బోధంతా నాకు తెలుసు. నీదంతా సుద్ద తప్పుడు బోధ, నీవు వెంబడించే యూదులు ఇసుకరేణువులవంటి వారు, గుడ్డివారు, మెస్సీయ విరోధులు, నాశనపాత్రులు, నరకలోక నివాసులు. కఠినులు, నీతిహీనులు, అబద్ధికులు, అంధులు. వాళ్ళతో నీవు నాశనానికి నడుస్తున్నావు. నీవు అసలైన యూదులను (యషువ మెస్సీయను, అపోస్తలులను) వదిలి అంధకారంలో కొట్టుమిట్టులాడుతూ "పాపవృక్షం" ద్వారా పాపాన్ని మాకు నీవు అందించనవసరం లేదు. నిన్ను నీవు రక్షించుకో, మా రక్షణకు ఏమీ ఫరవాలేదు. మాకు యషువ మెస్సీయ రక్షకుడుగా ఉన్నాడు. గనుక మాకు ఫికర్ లేదు, ఫియర్ అంతకన్నాలేదు. గనుక మాతో సవట ఛాలెంజీలు చేయకు. నీకు అంత పోరాడాలి అనే శక్తి ఉంటే ముఖాముఖిగా నీ ఆధారాలు అన్నీ పట్టుకొని రా. నేను చూపించే ఆధారాలు కూడా చూడు. నీ దొంగ బోధేమిటో నీకే తేలిపోతాది. నీవు వ్రాసిన నీ పత్రికల్లోంచే నీ అబద్ధ బోధను ఋజువు చేస్తాను. గనుక శక్తి ఉంటే రా. అమాయకులను, వాక్యం తెలియనివారిని మోసగించకు.

నీవు రంకెలు వేసినంత మాత్రాన సత్యము అబద్ధము అవ్వదు. పనికిమాలిన మాటలు వ్రాసినంత మాత్రాన నీవు చెప్పేది సత్యమని ఋజువు అవ్వదు. నీవు ఆత్మజ్ఞానంగాని కనీస అక్షరజ్ఞానం గాని లేనివాడవని నీ వ్రాతల మూలంగా నీవే ఋజువుచేసుకుంటున్నావు. యషువ మెస్సీయ నామం వాళ్ళను విమర్శించడానికి నీవు గాని, నీ అనుచరులు గాని సరిపోరు. మీరు అబద్ధబోధకులని మాకు బాగుగా తెలుసు. మీరు వంకరగా వ్యాఖ్యానించే ప్రతీదానికి సమాధానం మాదగ్గర ఉంది గనుక మీ పప్పులు మాదగ్గర ఉడకవు. మీరు కేకలు వాక్యం ఎరుగని వారిని, అమాయకులను, వాక్యంలో లోతు తెలియని వారిని మోసగించగలరేగాని మమ్ములను మోసగించలేరు.

Printed, Published and Owned by Isaac. E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram -533 253. E.G. Dt. and Publsihed at Malikipuram Editor Isaac E. Kusuma. All rights reserved